వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం

సయ్యద్ అజీం(ఫైల్)

దుండిగల్, మే 11: కూలీ పనుల కోసం బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం(సర్కిల్)డివిజన్ పరిధి, కైసర్‌నగర్‌లోని నయీం ఇంటి సమీపంలో నివాసముంటున్న ఖాజాబీ, ఉస్మాన్ దంపతులకు ఐదుగురు కొడుకులు ఉన్నారు. రెండో కొడుకు సయ్యద్ అజీం(45) రోజూవారి కూలీ. అతడు ఈనెల 3న ఉదయం కూలీకి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిన అజీం రాత్రి అయినా ఇంటికి రాలేదు. దీంతో అతడి ఆచూకీ కోసం వెతికారు. ఫలితం లేకపోవడంతో ఖాజాబీ శనివారం సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, అజీం గత కొంతకాలంగా మద్యానికి బానిసైనట్లు ఖాజాబీ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది.

బాచుపల్లి పీఎస్ పరిధిలో...

వై.శ్రీకాంత్(ఫైల్)

బాచుపల్లిలోని సాయి అనురాగ్ కాలనీలోని ఎంఎస్ఆర్ ఫ్లాజాలో నివాసముంటున్న వై.శ్రీకాంత్(34) స్థానికంగా ఉన్న కౌసల్యమణిదీప్ అపార్ట్‌మెంట్‌లోని ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఈనెల 9న ఉదయం ఉద్యోగానికి వెళ్లిన శ్రీకాంత్ రాత్రి అయినా తిరిగి ఇంటికి చేరుకోలేదు. ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుండటంతో ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు శ్రీకాంత్ ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువులు, స్నేహితులు ఇండ్లల్లో ఆరా తీసినప్పటికి ఫలితం దక్కలేదు. దీంతో శ్రీకాంత్ తల్లి నీరజ ఫిర్యాదు మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కొండాపూర్, మే 11: గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లి రైల్వేస్టేషన్ 6వ నంబర్ ప్లాట్‌ఫారం వద్ద గుర్తు తెలియని వ్యక్తి(60), గత నాలుగు రోజులుగా చుట్టుపక్కల ప్రాంతాల్లో యాచిస్తూ, రాత్రి వేళల్లో ప్లాట్‌ఫారంపై నిద్రిస్తున్నాడు. కాగా, సదరు వ్యక్తి అనారోగ్య సమస్యలు, ఆహార లోపంతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మద్యం పట్టివేత

అల్లాపూర్, మే 11: ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న ఓ వ్యక్తిని అల్లాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... ఎన్నికల నిబంధనలు అమలు ఉన్న నేపథ్యంలో బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న రూ.37,400 విలువ చేసే మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మద్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అల్లాపూర్ పోలీసులకు అప్పగించారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం..

సకాలంలో స్పందించి ప్రాణం కాపాడిన పోలీసులు

జగద్గిరిగుట్ట, మే11: పోలీసులు సకాలంలో స్పందించడంతో ఓ వ్యక్తి ప్రాణం కాపాడగలిగారు. సీఐ క్రాంతికుమార్ తెలిపిన వివరాల మేరకు.. జగద్గిరిగుట్ట అంజయ్యనగర్‌లో నివాసముండే సాయికుమార్ వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. సాయికుమార్ తాను చనిపోతున్నట్టు శుక్రవారం అర్ధరాత్రి ఏలూరులోని తనబావ అనిల్‌కు ఫోన్‌చేసి చెప్పాడు. దీంతో అతను వెంటనే జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇచ్చి సాయం కోరాడు. విధుల్లో ఉన్న పెట్రోలింగ్ సిబ్బంది బాధితుడి ఫోన్ సిగ్నల్ ఆధారంగా సంఘటనా స్థలానికి చేరుకొని అప్పటికే ఉరి వేసుకునేందుకు సిద్ధపడిన సాయికుమార్‌ను అడ్డుకున్నారు. ఆపై బంధువుల సమక్షంలో శనివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. విధుల్లో చాకచక్యంగా వ్యవహరించిన పెట్రోలింగ్ పోలీసులు గోపాల్, వినయ్‌ని సీఐ అభినందించారు.

వీడలేమంటూ వీడ్కోలంటూ..

హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని రిషి యూబీఆర్ మహిళా కళాశాలలో బీఎస్సీ బీకాం 30 వ , బీబీఏ మొదటి బ్యాచ్ వీడ్కోలు వేడుకలు శనివారం కళాశాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్లు తమ కళాశాల అనుభవాలను జూనియర్‌లతో పంచుకున్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, డ్యాన్స్‌లతో జూనియర్ సీనియర్ విద్యార్థులు సందడి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఫ్యాషన్‌షో పోటీల్లో మిస్ రిషిగా ఖుషి, పద్మిని, స్వేతాంజలి ఎంపికయ్యారు. వీరితోపాటు నందిని, వర్ష, నాగదుర్గ, సృజన, శశి అపర్ణ, నందినిలకు అవార్డులను అందించారు. కార్యక్రమంలో మాధవీలత, ఇతర సహ ఆచార్యులు, సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు. – మియాపూర్, మే 11

ఆకట్టుకున్న నృత్యప్రదర్శనలు

వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో పలువురి నృత్యకారుల కూచిపూడి, భరతనాట్య నృత్య ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో అలరించాయి. ఇందులో భాగంగా మాయా డ్యాన్స్ అకాడమీ గురువులు భావన గౌరీ, మేధా శ్రీగిరిలు తమ శిష్య బృందాలతో కలిసి భరతనాట్యం, కూచిపూడి నృత్యాలు ప్రదర్శించిన తీరు ఆద్యాంతం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి మాజీ ప్రధాని పీవీ.నర్సింహారావు కుమారుడు పీవీ.ప్రభాకర్‌రావు తదితరులు హాజరయ్యారు. – కొండాపూర్, మే 11

చేవెళ్లలో గులాబీ జెండా ఎగరడం ఖాయం


చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసానికి మద్దతుగా బైక్ ర్యాలీలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ


వివేకానందనగర్ డివిజన్‌లో బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ రోజాదేవిరంగారావు

- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే బైక్ ర్యాలీ

మియాపూర్/మాదాపూర్/కొండాపూర్/శేరిలింగంపల్లి, మే 11:చేవెళ్ల లోక్‌సభ స్థానంలో రెండు పర్యాయాలు గులాబీ జెండా అద్వితీయమైన గెలుపుతో రెపరెపలాడిందని, మూడోసారి అదే ఫలితం తథ్యమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. బ్యాలెట్ పత్రంతో పాటు ప్రజలందరి అండదండలతో ఈసారి అఖండ విజయంలోనూ కారుదే తొలి స్థానమన్నారు. చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కి మద్దతుగా వివేకానందనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు సహా పార్టీ నేతలతో ఎమ్మెల్యే గాంధీ శనివారం భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్విచక్ర వాహనంపై గల్లిగల్లీ తిరిగారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. సబ్బండ వర్గాల సంక్షేమానికి పాటుపడింది కేవలం బీఆర్ఎస్‌నని, ఏ రంగాన్ని నిర్లక్ష్యం చేయలేదన్నారు. వచ్చే నెల 3న విజయోత్సవాలు నిర్వహిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

❖ చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసానికి మద్దతుగా హైదర్‌నగర్, వివేకానందనగర్ డివిజన్‌లలో కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస్‌రావు, మాధవరం రోజాదేవి రంగారావు నేతృత్వంలో పార్టీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ పార్టీ నేతలు జిల్లా గణేశ్, కాశీనాద్ యాదవ్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టారు.

❖ మాదాపూర్ : కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హఫీజ్‌పేట్ డివిజన్‌లోని పలు కాలనీల్లో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా శనివారం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చేవెళ్ల గడ్డపై మూడవ సారి ముచ్చటగా బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేస్తామని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేసి చేవెళ్లలో అత్యధిక మెజార్టీని అందించాలన్నారు. కార్యక్రమంలో హఫీజ్‌పేట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాలింగ్ గౌతమ్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, ఏరియా కమిటీ సభ్యులు, బస్తీ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

❖ కొండాపూర్: చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడిగా బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు మద్దతుగా శేరిలింగంపల్లి వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు తీసిన బైక్ ర్యాలీకి చందానగర్‌లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. చందానగర్, కొండాపూర్ డివిజన్లలో ఆయా డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.

❖ శేరిలింగంపల్లి : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శనివారం శేరిలింగంపల్లి డివిజన్‌లో నిర్వహించిన బైక్‌ర్యాలీలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

❖ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం, టెలికాంనగర్, గచ్చిబౌలి, ఎన్టీఆర్‌నగర్‌కాలనీ, గౌలిదొడ్డి, నానక్‌రాంగూడ మీదుగా శనివారం బైక్‌ర్యాలీ నిర్వహించారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బైక్‌ర్యాలీ నిర్వహించారు.

శేరిలింగంపల్లి డివిజన్‌లో బీఆర్ఎస్ శ్రేణుల బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ నాగేందర్

కొండాపూర్‌లో బీఆర్ఎస్ బైక్ ర్యాలీ

ఆల్విన్‌కాలనీ డివిజన్ బైక్ ర్యాలీలో బీఆర్ఎస్ శ్రేణులు

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

ఓల్డ్‌బోయిన్‌పల్లిలో రోడ్‌షోలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు. చిత్రంలో కార్పొరేటర్ నర్సింహయాదవ్

బౌరంపేట్‌లో గడప గడపకు బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- కుత్బుల్లాపూర్‌లో జోరుగా బీఆర్ఎస్ నేతలు, శ్రేణుల ప్రచారం

దుండిగల్/బాలానగర్/కేపీహెచ్‌బీ కాలనీ/మూసాపేట, మే 11: బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలిసి రోడ్‌షో నిర్వహించారు. ఈసందర్భంగా డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారరథంలో రోడ్‌షో నిర్వహించారు.

❖ బాలానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా ఫతేనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ పండాల సతీశ్ గౌడ్ పార్టీ శ్రేణులతో కలిసి డివిజన్‌లో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సారధ్యంలో కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

❖ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్‌లో బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, స్థానిక కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి శుక్రవారం రాత్రి గడప గడపకు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీస్ గోవింద్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, వీరేశ్, అక్రం, గణేశ్, ప్రభు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

❖ మల్కాజిగిరిలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా శుక్రవారం రాత్రి స్థానికనేతలు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ డైరెక్టర్ జీతయ్య, పార్టీ మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ రంగయ్య, మాజీ ఉప సర్పంచ్ రాఘవేందర్‌గౌడ్, మాజీ వార్డు సభ్యులు బెజుగాం శ్రీను,నాయకులు నర్సింగ్‌రావు, కోటేశ్, కుంట్ల నందు, సూరారపు సాయి, మల్లేశ్, శ్రీశైలం, 25వ వార్డు యూత్ ప్రెసిడెంట్ భార్గవ్ రాజు, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

❖ కేపీహెచ్‌బీ కాలనీ: మల్కాజిగిరి పార్లమెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీల్లో రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా.. ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడంతో పాటు బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్, కార్యదర్శి ప్రభాకర్, బొట్టు విష్ణు, సంతోష్, అభిలాష్, రమేశ్ తదితరులు ఉన్నారు.

❖ మూసాపేట : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సంక్షేమ అభివృద్ధి సాధ్యమని మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు మల్కాజిగిరి ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా డివిజన్ పరిధిలోని శక్తినగర్, మహేశ్వరినగర్, భరత్‌నగర్ కాలనీల్లో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రసాద్‌రెడ్డి, రవీందర్, పవన్, చిరంజీవి, సాయిరెడ్డి, బుజ్జి, హరిత, రమాదేవి, శాంత, పాండురంగరెడ్డి, అనురాధ, ఉమ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డికి మద్దతుగా.. ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ నేతలు



భరత్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, బీఆర్ఎస్ శ్రేణులు

కూకట్‌పల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ నేతలు

బాలానగర్‌లో పార్టీ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

ఫతేనగర్‌లో బైక్ ర్యాలీలోపాల్గొన్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

అలరించిన కూచిపూడి నృత్యాలు

మాదాపూర్, మే 11: కళాకారులు కూచిపూడి నృత్య ప్రదర్శనలతో అలరించారు. మాదాపూర్‌లోని అన్నమాచార్య భావనా వాహినిలో పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ నటరాజ నృత్య నికేతన్ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శనల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీనటరాజ నృత్య నికేతన్ గురువు జయంతి కురుకుల శిష్య బృందం శాన్వి ఇషిత ముగాడ, అవ్యుక్త్ శ్యామ్, వైష్వి, శ్రీయన్వి, కృతిక వర్మ, ధృతి ధార, జగడపు చనువుల జాతర, చక్కని తల్లికి ఛాంగుభళా, ఒకపరికొకపరి, భావములోన భాహ్యం నందును, విన్నపాలు వినవలె వింత వింతలు వంటి సంకీర్తనలతో అలరించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసి ప్రసాద వితరణ గావించారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.154 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS Br.Mahabubnagar. ... **Disputant**
And
A. Badhru Nayak and others ... **Opponents**
To
NOTICE
1) A. Badhru Nayak S/o A. Dhevuja Nayak, aged 49 years, Occ: Police Constable (ITB.P), O/o 56th Betalion Visakapatnam, Police Station, Andrapradesh, R/o H.No.5-82/B, Mansurpally Thanda (V), Gandeed (M), Mahabubnagar (D).
2) K. Hanmya S/o K. Manikya Nayak, aged 38 years, Occ: A.R. Head Constable - 6437, (Emp. No.1467548), O/o Gachibowli Police Station, Cyberabad, Rangareddy (D), R/o H.No.5-56, Mansurpally Thanda (V), Gandeed (M), Mahabubnagar
3) A. Gonya Naik S/o A. Bhojya Naik, aged 45 years, Occ: A.R.Head Constable - 3030, (Emp. No.1415155), O/o Gachibowli Police Station, Cyberabad Ranga Reddy (D), R/o H.NO.4-165/B, Om nagar colony, Rajendra Nagar, Rangareddy Dist.
4) M. Naya naik S/o M. Rukya Nayak, aged 33 years, Occ: Police Constable (No.2147), O/o Koilkonda Police Station (V&M), Mahabubnagar (D), H.No.1-4/3, Chandra naik thanda (V), Maddur (M), Narayanapet (D). ...**Opponents**
Claim for Recovery of Rs.11,99,825/- (Rupees Eleven Lakhs Ninety Nine Thousand Eight Hundred Twenty Five Only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **25-05-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415